E-4

## Entrance Examinations 2025

## Ph.D. Telugu

Time: 2 hours Max. Marks: 70

**Hall Ticket Number**

| |
|---|
| |

### INSTRUCTIONS FOR THE CANDIDATE

i) Write your Hall Ticket Number in the OMR Answer Sheet given to you. Also write the Hall Ticket Number in the space provided above.

ii) There is no negative marking.

iii) Answers are to be marked on the OMR Answer Sheet following the instructions provided there upon.

iv) Handover the OMR Answer Sheet at the end of the examination to the Invigilator.

v) No additional sheets will be provided. Rough work can be done in the question paper itself / space provided at the end of the booklet.

vi) The question paper contains **15 pages** and the questions are of objective type. Only the question paper may be taken away by the candidate at the end of the examination.

1. 'ధీమత్' శబ్దానికి ప్రథమా ఏకవచన రూపం ( )

A. ధీమతః

B. ధీమాన్

C. ధీమత్

D. ధీమంతః

2. సరికాని జతలను గుర్తించండి ( )

I. దుగాగమం — 1. లాట్టు

II. నుగాగమం — 2. లట్టు

III. ఇగాగమం — 3. లిట్టు

IV. ఎదగాగమం — 4. ల్రట్టు

A. I, II

B. I, III

C. I, IV

D. II, III

3. జతపరచండి ( )

I. ప్రాసంగికేతివృత్తం — 1. మధ్యమ పాత్రలు

II. శుద్ధ విష్కంభం — 2. మధ్యమ, నీచ పాత్రలు

III. ప్రవేశకం — 3. పతాక, ప్రకరి

IV. మిశ్ర విష్కంభం — 4. నీచ పాత్రలు

| | I | II | III | IV |
|---|---|---|---|---|
| A. | 1 | 2 | 3 | 4 |
| B. | 2 | 3 | 4 | 1 |
| C. | 3 | 1 | 4 | 2 |
| D. | 4 | 1 | 3 | 2 |

4. సరియైన సమాధానం గుర్తించండి ( )

A. కార్యావస్థలు – కథాగమన విభాగాలు

B. అర్థ ప్రకృతులు – బాహ్య నిర్మాణ దశలు

E-4

C. అర్థోపక్షేపకాలు – నాటక అంతర్గత అవస్థలు

D. పంచసంధులు – సూచ్య భాగాలు

5. సరికాని దానిని గుర్తించండి ( )

A. ఆవు – ఆలు

B. జాము – జాలు

C. మీసము – మీసాలు

D. చుట్టము – చుట్టలు

6. నిపాతం కాని దానిని గుర్తించండి ( )

A. పృధ్వీ వాచి భూ శబ్దంబునకు భువి యగు

B. ఐకారం బీ తుల్యంబు

C. కద్రువ నాగమాత

D. నౌ శబ్దంబునకు నావయగు

7. విభిన్నంగా ఉన్న దానిని గుర్తించండి ( )

A. కర్మార్థం

B. సహార్థం

C. కరణార్థం

D. తుల్యార్థం

8. సరికాని దానిని గుర్తించండి ( )

A. నిక్కల – బహువ్రీహి

B. పాపఱేడు – బహువ్రీహి

C. కవ్వడి – బహువ్రీహి

D. పువ్విలుకాడు – బహువ్రీహి

9. ఈ కింది వాటిని జతపరచండి ( )

| | |
|---|---|
| I. విష్ణు + ఏ | 1. అవజాదేశ సంధి |
| II. ప్ర + ఊఢః | 2. పరరూప సంధి |
| III. గో + అగ్రమ్ | 3. వృద్ధి సంధి |
| IV. శివ + ఏహి | 4. అయవాయవాదేశ సంధి |

| | I | II | III | IV |
|---|---|---|---|---|
| A. | 4 | 2 | 1 | 3 |
| B. | 3 | 2 | 1 | 4 |
| C. | 1 | 3 | 2 | 4 |
| D. | 4 | 3 | 1 | 2 |

10. ఈ కింది వాటిని జతపరచండి ( )

I. మృచ్ఛకటికం 1. ప్రద్యోతుడు

II. ప్రతిజ్ఞాయౌగంధరాయణం 2. మలయ కేతువు

III. మాళవికాగ్నిమిత్రం 3. శర్విలకుడు

IV. ముద్రారాక్షసం 4. మాధవసేనుడు

| | I | II | III | IV |
|---|---|---|---|---|
| A. | 3 | 4 | 2 | 1 |
| B. | 3 | 1 | 4 | 2 |
| C. | 2 | 3 | 1 | 4 |
| D. | 4 | 2 | 3 | 1 |

11. 'లభతే' అనేది లభష్ ధాతువు ఏ లకారానికి చెందిన రూపం ( )

A. లట్ C. లిజ్

B. లోట్ D. లృట్

12. 'ప్రాచీనం నుండి ఆధునికం' పద్ధతిలో కింది గ్రంథాల వరుస ( )

I. కావ్యాలంకార చూడామణి III. బాలవ్యాకరణము

II. అప్పకవీయము IV. ఆంధ్ర భాషాభూషణము

A. I II III IV C. I IV III II

B. II I III IV D. IV I II III

13. 'గ్రిమ్స్ లా' దీనిని సూచిస్తుంది ( )

A. అర్థ విపరిణామం C. ధ్వని పరిణామం

B. వస్తు విపరిణామం D. పద పరిణామం

14. తెలుగులో పదాది సంయుక్తాక్షరాలు ఈ శతాబ్దాల నుండి కనిపిస్తాయి ( )

A. క్రీ. శ. 2 – 3 C. క్రీ. శ. 4 – 5

B. క్రీ. శ. 3 – 4 D. క్రీ. శ. 5 – 6

15. మూలద్రావిడ భాషలోని '★క' తెలుగులో అగ్రాచ్చుల ముందు – గా మారుతుంది ( )

A. 'ఖ' కారం
B. 'చ' కారం
C. 'త' కారం
D. 'ప' కారం

16. మల్లిదేవ నందవర్మ దానశాసనంలో ఆంధ్ర శబ్దం ఈ అర్థంలో వాడబడింది ( )

A. దేశవాచి
B. భాషావాచి
C. జాతివాచి
D. దిగ్వాచి

17. 'నాకు కళ్ళజోడు ఉంది' అన్న వాక్యంలో '–కు' ప్రయోగింపబడిన అర్థం ( )

A. సంప్రదానార్థం
B. గమ్యార్థం
C. సంబంధార్థం
D. స్వామ్యార్థం

18. కింద ఇచ్చిన ప్రకటన వాక్యాలను గమనించండి ( )

I. కుయి – కువి భాషలకు సంబంధం లేదు
II. కువి భాషలలో కంఠ మూలస్పర్శం ఉంది
III. కుయి భాషకు మాండలికాలు లేవు
IV. కుయి భాషలో వర్ణవ్యత్యయం ఉంది

పై వాక్యాలలో సరియైనవి

A. I, II
B. II, III
C. I, IV
D. II, IV

19. ఈ ప్రకటన వాక్యాలను గమనించండి ( )

I. తెనుగు దేశ్యమైన దిగ్వాచి
II. ఆంధ్ర శబ్దం మొదటగా జాతివాచకంగా ప్రయోగించబడింది
III. ఆంధ్ర శబ్దం మొదటగా భాషావాచిగా ప్రయోగించబడింది
IV. తెలుగు దేశ్యమైన దిగ్వాచి

పై వాక్యాలలో సరియైనవి

A. I, II
B. II, III
C. I, III
D. I, IV

20. కింద ఇచ్చిన జంటలను గమనించండి ( )

| | |
|---|---|
| I. క | 1. పార్శ్వికం |
| II. జ | 2. తాడితం |
| III. ల | 3. శ్వాస స్పర్శం |
| IV. ర | 4. నాదస్పర్శం |

పై జంటల సరియైన వరుస

| | I | II | III | IV |
|---|---|---|---|---|
| A. | 1 | 2 | 3 | 4 |
| B. | 2 | 1 | 4 | 3 |
| C. | 4 | 3 | 2 | 1 |
| D. | 3 | 4 | 1 | 2 |

21. కింద ఇచ్చిన జంటలను గమనించండి ( )

| | |
|---|---|
| I. అక్షరం | 1. Manner |
| II. రీత్యర్థం | 2. Surface Structure |
| III. కరణార్థం | 3. Syllable |
| IV. వ్యక్త నిర్మాణం | 4. Instrumental |

పై జంటల సరియైన వరుస

| | I | II | III | IV |
|---|---|---|---|---|
| A. | 3 | 2 | 4 | 1 |
| B. | 3 | 1 | 4 | 2 |
| C. | 2 | 1 | 3 | 4 |
| D. | 3 | 2 | 1 | 4 |

22. జిహ్వామూలాలతో మొదలుపెట్టే అనునాసికాల వరుస ( )

I. జిహ్వామూలీయ నాదానునాసికం
II. దంతమూలీయ నాదానునాసికం
III. తాలవ్య నాదానునాసికం
IV. ఉభయోష్ఠ్య నాదానునాసికం
V. మూర్ధన్య నాదానునాసికం

A. I III V II IV
B. I II III IV V
C. I III IV II V
D. I IV III II V

23. జతపరచండి ( )

I. అంపశయ్య 1. నవీన్

II. చివరికి మిగిలేది 2. గోపీచంద్

III. అల్పజీవి 3. బుచ్చిబాబు

IV. అసమర్థుని జీవయాత్ర 4. రావిశాస్త్రి

| | I | II | III | IV |
|---|---|---|---|---|
| A. | 1 | 2 | 4 | 3 |
| B. | 1 | 2 | 4 | 3 |
| C. | 3 | 2 | 4 | 1 |
| D. | 1 | 3 | 4 | 2 |

24. "ఉర్విలోన మహాకవి యోగి వంటివాడు" అని విశ్వనాథ పంచశతిలో చేసిన సిద్ధాంత వాక్యానికి కల్పవృక్షం సమన్వయ స్థానం" అనే వ్యాఖ్య చేసినవారు ( )

A. తుమ్మపూడి కోటీశ్వరరావు

B. వడలి మందేశ్వరరావు

C. ముదిగొండ వీరభద్రయ్య

D. కోవెల సంపత్కుమారాచార్య

25. సిద్ధాంత గ్రంథాల్లో పరిశోధకుని రచనాశైలి ( )

A. ఆలంకారికం

B. వస్త్వాశ్రయం

C. ఆత్మాశ్రయం

D. ఏదీకాదు

26. "నేను నా దేశానికి పరాయి వాడిని, జ్వలిస్తున్న ఏకాకిని" అన్న కవి ( )

A. మహాస్వప్న

B. నిఖిలేశ్వర్

C. నగ్నముని

D. జ్వాలాముఖి

27. "కవిత్వాన్నయినా వస్తువు, కవి, కావ్యం, శ్రోతలు ఈ నాలుగు అంశాల దృష్ట్యా చూడవలసి ఉంటుంది." అని అన్నవారు ( )

A. కడియాల రామ్మోహన్ రాయ్

B. వెల్చేరు నారాయణరావు

C. పాపినేని శివశంకర్

D. కొలకలూరి ఇనాక్

28. "కులమే నా రంగు, కటిక దరిద్రమే నా కొంగు, కింది మెట్టే నా బతుకు" అన్న కవయిత్రి ( )

A. చల్లపల్లి స్వరూపరాణి

B. జి. విజయలక్ష్మి

C. జూపాక సుభద్ర

D. గోగు శ్యామల

29. "ఉరిత్రాళ్ళు నా ఊహలు, సంకెళ్లు నా మాటలు, నాపై రువ్విన రాళ్లు నా అక్షరాలు" అన్న కవి ( )

A. ఎల్లోరా
B. వరవరరావు
C. కుందుర్తి
D. అజంతా

30. "ఇది నాగలి – ఇది దాగలి, ఇదే పునాది, సైతానుకు ఇదే సమాధి" అన్న కవి ( )

A. అనిశెట్టి
B. సుద్దాల హనుమంతు
C. ఆరుద్ర
D. తిరునగరి రామాంజనేయులు

31. "త్రపామయీ" పేరుతో కవిత రాసినవారు ( )

A. దాశరథి
B. కృష్ణశాస్త్రి
C. కాళోజీ
D. పురిపండా అప్పలస్వామి

32. జతపరచండి ( )

| | |
|---|---|
| I. ముచ్చిచ్చు | 1. బహువ్రీహి |
| II. పూబోడి | 2. ద్వంద్వం |
| III. వాడిమాట | 3. కర్మధారయం |
| IV. వెచ్చసచ్చములు | 4. సమాహార ద్విగువు |

| | I | II | III | IV |
|---|---|---|---|---|
| A. | 3 | 2 | 4 | 1 |
| B. | 1 | 2 | 3 | 4 |
| C. | 4 | 1 | 3 | 2 |
| D. | 4 | 3 | 1 | 2 |

33. బాల వ్యాకరణం ప్రకారం "అధ్వవాచకములు" అన్న వాటికి ఉదాహరణలు ( )

A. క్రోశము, ఆమడ
B. నిన్న, నేడు, మాపు
C. సంఖ్యా వాచకాలు
D. విశేషణ వాచకాలు

34. ఆమె పాదాలు పారాణి పెట్టకపోయినను ఎఱ్ఱగానున్నవి ( )

A. అపహ్నుత్యలంకారం
B. పర్యాయోక్త్యలంకారం
C. విభావనాలంకారం
D. దృష్టాంతాలంకారం

35. జతపరచండి ( )

I. భావిని ధాతువునకు — 1. లజి

II. వ్యతిరేకంబున ధాతువునకు — 2. లృట్

III. ఆశీశ్శాప సంప్రార్థనలందు — 3. లిట్

IV. భూతంబున — 4. లూట్

| | I | II | III | IV |
|---|---|---|---|---|
| A. | 1 | 2 | 3 | 4 |
| B. | 2 | 1 | 4 | 3 |
| C. | 4 | 3 | 1 | 2 |
| D. | 1 | 3 | 4 | 2 |

36. జతపరచండి ( )

I. తెలివిడి — 1. మతుబర్థం

II. చెంచిత — 2. భావార్థం

III. నాయకరము — 3. స్వార్థము

IV. కటిబంటి — 4. దఘ్నార్థంబు

| | I | II | III | IV |
|---|---|---|---|---|
| A. | 3 | 1 | 2 | 4 |
| B. | 1 | 2 | 3 | 4 |
| C. | 4 | 3 | 1 | 2 |
| D. | 2 | 1 | 4 | 3 |

37. 'ఞ, న' వర్ణాలు పరస్పరం యతి చెల్లడం ( )

A. సరసయతి

B. వర్గయతి

C. నిత్య సమాసయతి

D. సంయుక్తయతి

38. "మాను మాను పువ్వుగాచే మావి కింద రాశి పోసే" ఈ కోవలోకి వస్తుంది ( )

A. ఏతాముపాట

B. పడవపాట

C. రోకటిపాట

D. కపిలపాట

39. ఒక సాంస్కృతిక ప్రదేశానికి చెందిన జనం మధ్య అవగాహనకు, మానవతాతీత విషయాలను అర్థం చేసుకోవడానికి సహాయం చేసేవి ( )

A. కథనాలు
B. పురాగాథలు
C. ఐతిహ్యాలు
D. కళారూపాలు

40. శ్రీశైలంలో శివరాత్రి సమయంలో తమ వేషాలను ధరించి ప్రదర్శనలు ఇచ్చేవారు ( )

A. గొరవయ్యలు
B. పులివేషం వాళ్ళు
C. పగటివేషం వాళ్ళు
D. బహు రూపులు

41. తొలి దళిత కవితా సంకలనం ( )

A. ముల్లుకర్ర
B. కాస్త సిగ్గుపడదాం
C. చిక్కనవుతున్న పాట
D. పంచమ వేదం

42. వరుసక్రమాన్ని అవరోహణ క్రమంలో గుర్తించండి ( )

I. దాశరథి 'అగ్ని ధార'
II. రెంటాల 'సంఘర్షణ'
III. కుందుర్తి 'తెలంగాణ'
IV. పుట్టపర్తి 'పురోగమనం'

| | | | |
|---|---|---|---|
| A. I | II | IV | III |
| B. III | IV | II | I |
| C. II | III | IV | I |
| D. IV | III | I | II |

43. సరియైన వరుసక్రమాన్ని గుర్తించండి ( )

A. కవిత్వతత్త్వ విచారము, విగ్రహతంత్ర విమర్శనము, నన్నయ భట్టారకుడు, వివేకచంద్రికా విమర్శనము.
B. కవిత్వతత్త్వ విచారము, విగ్రహతంత్ర విమర్శనము, వివేకచంద్రికా విమర్శనము, నన్నయ భట్టారకుడు.
C. విగ్రహతంత్ర విమర్శనము, వివేకాచంద్రికా విమర్శనము, నన్నయ భట్టారకుడు, కవిత్వతత్త్వ విచారము
D. నన్నయ భట్టారకుడు, విగ్రహతంత్ర విమర్శనము, కవిత్వతత్త్వ విచారము, వివేకచంద్రికా విమర్శనము

44. "బ్రౌన్ దొర ఆంధ్ర భాషకు అమరసింహుని వంటివారు" అని పేర్కొన్నవారు ( )

A. కందుకూరి వీరేశలింగం
B. కురుగంటి సీతారామయ్య
C. జయంతి రామయ్య పంతులు
D. మధునాపంతుల సత్యనారాయణ

45. తొలి కంద పద్యం గల కురిక్యాల శాసనం లభించిన ప్రదేశం. ( )

A. బొమ్మలగుట్ట

B. కీసరగుట్ట

C. కొండ పోచమ్మ

D. కొండగట్టు

46. "శివాయ విష్ణు రూపాయ శివ రూపాయ విష్ణవే / శివస్య హృదయం విష్ణుః విష్ణోశ్చ హృదయగ్ం శివః" అనే శ్లోకం తిక్కనలోని ఈ క్రింది తత్త్వానికి ప్రతీక. ( )

A. అద్వైతం

B. విశిష్టాద్వైతం

C. హరిహరనాథాద్వైతం

D. శుద్ధాద్వైతం

47. జతపరచండి ( )

I. సముద్ర మథన వృత్తాంతం

II. వింధ్య పర్వత విజృంభణం

III. త్రిపుర సంహారం

IV. హంస రాయబారం

1. పల్నాటి వీరచరిత్ర

2. శృంగార నైషధం

3. భీమేశ్వర పురాణం

4. క్రీడాభిరామం

5. హరవిలాసం

6. కాశీఖండం

| | I | II | III | IV |
|---|---|---|---|---|
| A. | 5 | 6 | 3 | 2 |
| B. | 6 | 5 | 2 | 1 |
| C. | 4 | 3 | 5 | 6 |
| D. | 1 | 2 | 5 | 6 |

48. కళిక అనగా... ( )

A. రగడ భేదం

B. ప్రత్యయం

C. వృత్తం

D. విభక్తి

49. భరతుని నాట్యశాస్త్రం ప్రకారం "స్వర తాళానుభావకమైన పదం" ( )

A. గాంధర్వం

B. వస్తువు

C. ఆంగికం

D. సాత్వికం

50. జతపరచండి ( )

I. రంగాజమ్మ — 1. సత్యభామా సాంత్వనం

II. చెంగల్వ కాళకవి — 2. మన్నారుదాస విలాసం

III. లింగనమఖి కామేశ్వరకవి — 3. గంగా గౌరీవిలాసం

IV. ఏకామ్రనాథుడు — 4. రాజగోపాల విలాసం

5. అహల్యా సంక్రందనం

6. సిద్ధేశ్వర చరిత్ర

| | I | II | III | IV |
|---|---|---|---|---|
| A. | 1 | 5 | 2 | 1 |
| B. | 2 | 6 | 4 | 5 |
| C. | 2 | 4 | 1 | 6 |
| D. | 6 | 2 | 3 | 4 |

51. "అస్మదీయానూన ప్రతిభార్ణవోదీర్ణ రుచిర వస్తువిస్తారితోత్తమ కావ్య రత్న విభూషణము"అని విస్తార కవిత విషయమును ప్రస్తావించిన గ్రంథం ( )

A. శ్రీకర భాష్యము

B. కుమార సంభవము

C. శివతత్త్వసారము

D. అనుభవసారము

52. సరికాని వాటిని గుర్తించండి ( )

I. కాశీఖండంలోని పాత్ర గుణనిధి

II. పాండురంగ మాహాత్మ్యంలోని పాత్ర నత్కీరుడు

III. శ్రీకాళహస్తి మాహాత్మ్యంలోని పాత్ర పుండరీకుడు

IV. ఉద్భటారాధ్య చరిత్రలోని పాత్ర మదాలసుడు

A. I, II

B. II, III

C. III, IV

D. I, IV

53. ఒక భాషలోని పదాన్ని విరుపు చేయడం వల్ల వాచ్యార్థానికి, లక్ష్యార్థానికి అనువర్తించే శ్లేష ( )

A. ఆంధ్ర భాషా సంస్కృతాభి భాషా శ్లేష

B. అర్థాన్వయ శ్లేష

C. శబ్దాన్వయ శ్లేష

D. ముఖ్య గౌణ వృత్తి శ్లేష

54. జతపరచండి ( )

I. శిరీష కుసుమ పేశల సుధామయోక్తులు
II. అతులిత మాధురీ మహిమ
III. లలాటేక్షణ భక్తిశీలురు
IV. పద గుంఫనము

1. తెనాలి రామకృష్ణుడు
2. నంది తిమ్మన
3. రామరాజభూషణుడు
4. అల్లసాని పెద్దన
5. ధూర్జటి
6. పింగళి సూరన

| | I | II | III | IV |
|---|---|---|---|---|
| A. | 6 | 1 | 4 | 5 |
| B. | 4 | 5 | 6 | 1 |
| C. | 2 | 3 | 6 | 5 |
| D. | 6 | 5 | 2 | 3 |

55. సరికాని వాటిని గుర్తించండి ( )

I. జక్కన విక్రమార్క చరిత్రలో గల లక్షణం చమత్కారము
II. అనంతామాత్యుడి భోజరాజీయంలో గల లక్షణం వార్త
III. కొరవిగోపరాజు సింహాసన ద్వాత్రింశికలో గల లక్షణం జాతి
IV. చేమకూర వెంకటకవి విజయవిలాసములో గల లక్షణం అర్థ గౌరవము

A. II, III
B. I, II
C. III,IV
D. I, IV

56. తిక్కన "హృదయాహ్లాది చతుర్థమూర్జిత కథోపేతంబు నానా రసాభ్యుదయోల్లాసి" గా తీర్చిదిద్దిన పర్వం ( )

A. విరాట పర్వం
B. ఉద్యోగ పర్వం
C. శాంతి పర్వం
D. స్వర్గారోహణ పర్వం

57. R.S. Boggs చేసిన జానపద విజ్ఞాన వర్గీకరణలో 'W' అనే అక్షరం దీనిని సూచిస్తుంది ( )

A. ఆహారం
B. పానీయం
C. సామెత
D. పొడుపుకథ

58. సరియైన వరుస క్రమాన్ని గుర్తించండి ( )

A. ఉపయుక్త గ్రంథసూచి, ఫలితాంశాలు, అధ్యాయాలు, కృతజ్ఞతలు

B. కృతజ్ఞతలు, ఉపయుక్త గ్రంథసూచి, ఫలితాంశాలు, అధ్యాయాలు

C. కృతజ్ఞతలు, అధ్యాయాలు, ఫలితాంశాలు, ఉపయుక్త గ్రంథసూచి

D. అధ్యాయాలు, కృతజ్ఞతలు, ఉపయుక్త గ్రంథసూచి, ఫలితాంశాలు

59. ఈ కింది వానిని క్రమ పద్ధతిలో అమర్చండి ( )

I. క్షేమేంద్రుడు

II. విశ్వనాథుడు

III. రాజశేఖరుడు

IV. విద్యానాథుడు

A. II, IV, III, I

B. III, I, IV, II

C. I, III, II, IV

D. IV, II, I, III

60. ఈ కింది వానిని జతపరచండి ( )

I. యౌగికము — 1. పంకజము

II. రూఢము — 2. పాచకుడు

III. యోగరూఢము — 3. ఆకాశము

IV. యౌగిక రూఢము — 4. ఉద్భిదము

| | I | II | III | IV |
|---|---|---|---|---|
| A. | 2 | 3 | 1 | 4 |
| B. | 3 | 2 | 4 | 1 |
| C. | 1 | 2 | 4 | 3 |
| D. | 4 | 1 | 3 | 2 |

61. ఆవులింత తొమ్మిదవ సాత్త్విక భావమని చెప్పిన ఆలంకారికుడు ( )

A. ఉద్భటుడు

B. విశ్వనాథుడు

C. జగన్నాథ పండితరాయలు

D. భానుదత్తుడు

62. జానపద విజ్ఞానానికి ఆంగ్లంలో గల రెండు పదాలు ( )

I. Folklore

II. Popular Antiquities

III. Notes and Queries

IV. Periodical

A. I, II
C. III, IV
B. II, III
D. I, IV

63. ఈ కింది వానిని జతపరచండి ( )

I. BALLAD — 1. నెమలి నృత్యం
II. ఖోందులు — 2. BALLARE
III. గోండులు — 3. Volkslied
IV. Folk Songs — 4. గుసాడి నృత్యం

| | I | II | III | IV |
|---|---|---|---|---|
| A. | 2 | 4 | 1 | 3 |
| B. | 2 | 1 | 4 | 3 |
| C. | 3 | 4 | 1 | 2 |
| D. | 4 | 1 | 3 | 2 |

64. జతపరచండి ( )

I. Hard not to crack — 1. కాకులను గొట్టి గద్దలకు వేయు
II. Nine days wonder — 2. తలదూర్చు
III. Rob Peter and pay Paul — 3. కొరకరాని కొయ్య
IV. Poke one's nose into — 4. మూణ్ణాళ్ళ ముచ్చట

| | I | II | III | IV |
|---|---|---|---|---|
| A. | 2 | 1 | 4 | 3 |
| B. | 2 | 3 | 1 | 4 |
| C. | 1 | 3 | 4 | 2 |
| D. | 3 | 4 | 1 | 2 |

65. "సాహిత్య విమర్శకులందరూ రస సిద్ధాంతాన్ని ఆమోదిస్తున్నారని గానీ, దాన్ని ప్రమాణంగా గ్రహించి కృతి పరిశీలన చేస్తున్నారని గానీ పొరపాటు పడకూడదు." – ఈ అభిప్రాయం వ్యక్తం చేసినవారు ( )

A. రాచమల్లు రామచంద్రారెడ్డి
C. కోవెల సుప్రసన్నాచార్య
B. కె. కె. రంగనాథాచార్యులు
D. వల్లంపాటి వెంకట సుబ్బయ్య

66. "చేదలు" అనే పదం ( )

A. ఏకవచనం
B. బహువచనం
C. నిత్య ఏకవచనం
D. నిత్య బహువచనం

67. ప్రభుత్వం చేత నిషేధించబడిన గ్రంథాలు ( )

I. భవిష్యత్ చిత్రపటం
II. ఉద్యమం నెలబాలుడు
III. మార్చ్
IV. రహస్యోద్యమం

A. I, II
B. III, IV
C. I, III
D. II, IV

68. జతపరచండి ( )

I. Haplology — 1. అజ్లోపం
II. Anaptyxis — 2. వర్ణాధిక్యం
III. Epenthesis — 3. వర్ణనాశం
IV. Syncopation — 4. స్వరభక్తి

| | I | II | III | IV |
|---|---|---|---|---|
| A. | 2 | 4 | 1 | 3 |
| B. | 1 | 3 | 4 | 2 |
| C. | 3 | 4 | 2 | 1 |
| D. | 4 | 3 | 2 | 1 |

69. "ఇది కర్రతో చేసిన కుర్చీ" ఈ వాక్యంలో – తో అనే విభక్తి ఏ అర్థంలో వాడబడింది ( )

A. కరణార్థం
B. సహార్థం
C. రీత్యర్థం
D. పదార్థార్థం

70. "గురజాడ అప్పారావు మహాశిల్పి, సంఘసంస్కర్త" అని అన్నవారు ( )

A. శ్రీ శ్రీ
B. రాయప్రోలు
C. గిడుగు
D. విశ్వనాథ

UNIVERSITY OF HYDERABAD

ENTRANCE EXAMINATIONS - 2025

PH.D. ADMISSIONS - JUNE 2025 SESSION

School/Department/Centre : **Department of Telugu**

Course : **Ph.D.** Subject : **Telugu**

| Q.No. | Answer | Q.No. | Answer | Q.No. | Answer |
|---|---|---|---|---|---|
| 1 | B | 26 | B | 51 | B |
| 2 | C | 27 | B | 52 | B |
| 3 | C | 28 | B | 53 | D |
| 4 | B | 29 | D | 54 | B |
| 5 | C | 30 | C | 55 | A |
| 6 | B | 31 | A | 56 | A |
| 7 | A | 32 | C | 57 | D |
| 8 | B | 33 | A | 58 | C |
| 9 | D | 34 | C | 59 | B |
| 10 | B | 35 | B | 60 | A |
| 11 | A | 36 | A | 61 | D |
| 12 | D | 37 | A | 62 | A |
| 13 | C | 38 | D | 63 | B |
| 14 | C | 39 | B | 64 | D |
| 15 | B | 40 | D | 65 | D |
| 16 | A | 41 | C | 66 | C |
| 17 | D | 42 | B | 67 | C |
| 18 | D | 43 | C | 68 | C |
| 19 | A | 44 | B | 69 | D |
| 20 | D | 45 | A | 70 | D |
| 21 | B | 46 | C | | |
| 22 | A | 47 | A | | |
| 23 | D | 48 | A | | |
| 24 | A | 49 | B | | |
| 25 | B | 50 | ANYONE | | |

Note/Remarks:

17/6

**Signature**
**School/Department/Centre**